| 27. | Vartha | 9 October 2009 |
|---|---|---|

హైదరాబాద్ వార్త

శుక్రవారం 9 అక్టోబర్ 2009 20 పేజీలు



# 27 నుంచి ఫిల్మ్‌ఫెస్టివల్ నిర్వహణ




ప్రభాతవార్త, సిటీబ్యూరో హైదరాబాద్, అక్టోబర్ 8

ఇండియాస్ ప్రీమియర్ వైల్డ్ లైఫ్ అండ్ ఎన్విరాన్మెంటల్ ఫిల్మ్‌ఫెస్టివల్ ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు సిఎంఎస్ వాతావరణ్ రీజినల్ ఆఫీసర్ ఆర్.వి.వి.కృష్ణ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చలన చిత్రోత్సవం ఢిల్లీలోని ఇండియ హాబిటాట్ సెంటర్‌లో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ప్రతిష్టాత్మకమైన ఈ చిత్రోత్సవాల్లో 106 చిత్రాలను ప్రదర్శిస్తున్నామని, వీటిల్లో 73 చిత్రాలు భారత్,33 అబ్రాడ్‌కు చెందినవి.దేశంలోని 20 రాష్ట్రాల నుంచి ఈ చిత్రాలు వచ్చాయని అన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో మరో 22 అంశాలను ప్రదర్శించబోతున్నట్లు ఆయన చెప్పారు. దక్షిణ భారత దేశం నుంచి తొమ్మిది చిత్రాలు ఎంపిక కాగా, అందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 'ఏ గార్డెన్ డ్రీమ్, ఫ్యూల్ డ్యూయెల్,ది ఫార్మర్ అండ్ హిస్ గోట్ 'మూడు చిత్రాలున్నాయని అన్నారు.